# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 10-11-2020

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-11-10 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2020-11-11 | 2020-11-12 | 2020-11-13 | 2020-11-14 | 2020-11-15 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 2.0 | 4.0 | 5.0 | 2.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.0 | 30.7 | 30.8 | 29.0 | 30.6 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 17.9 | 20.9 | 20.1 | 20.0 | 20.3 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 84 | 94 | 95 | 96 | 93 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 43 | 55 | 56 | 58 | 52 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 11.4 | 12.5 | 9.5 | 11.2 | 14.2 |
| గాలి దిశ (డిగ్రీ) | 63 | 26 | 64 | 71 | 56 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 4 | 7 | 8 | 7 | 6 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29-31 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 17-20 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

పొడి వాతావరణం ఉన్నందున బాల్య దశలో వున్న వేరుశనగలో రసం పీల్చు పురుగులు నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ విత్తుకొనే రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, TCGS-1157, TCGS-1073 వంటి రకాలను ఎన్నుకొని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. (లేదా) మాంకోజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు ఉండేలా చూడాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| కంది | • ప్రస్తుతం మొగ్గ దశలో ఉన్న కందిలో మరుకా మచ్చల పురుగు, శనగ పచ్చ పురుగు వంటి కాయ తొలుచు పురుగు ఆశించకుండా గ్రుడ్డు దశలోనే 5 శాతం వేపగింజల కషాయం (5% NSKE) పిచికారి చేసుకోవాలి. • పూత మొదలయ్యే దశలో ఉన్న పంటలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి • కాయ దశలో వున్నప్పుడు ఇండాక్సికార్బ్ 1 మి.లీ. (లేక) స్పైనోసాడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • రబీ మొక్క జొన్న విత్తుకోనేందుకు ప్రస్తుతం అనువైన సమయం. విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తిన 24-48 గం.లలో నేలలో తేమ ఉండగానే అట్రజిన్ కలుపు మందు తేలిక నేలలలో ఎకరాకు 800 గ్రా. లేక బరువు నేలల్లో 1200 గ్రా. / 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • టమోట పంటలో సూది పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు నివారణకు పురుగు సోకిన కొమ్మలను తుంచి దూరంగా పారవేయవలెను. ఫిరమోన్ ట్రాప్స్ ఎకరాకు 8 చొప్పున అమర్చుకోవాలి. పురుగు ఉధృతిని బట్టి నివారణగా స్పైనోసాడ్ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |